# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :106 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 26-06-2025 | పేజీలు:4 వెల: 2.00


## పాలిథీన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం.. ముగ్గురు మృతి, ముగ్గురికి గాయాలు

న్యూఢిల్లీ: ఢిల్లీలో అగ్నిప్రమాదం జరిగింది. రితాలా మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న పాలిథీన్ ఫ్యాక్టరీలో మంటలు వ్యాపించాయి. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.


మరో ముగ్గురు గాయపడ్డారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ ఇంకా సాగుతున్నట్లు అధికారులు చెప్పారు. సుమారు 15 ఫైరింజన్లు మంటలు అర్పుతున్నాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్‌కు చెందిన సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఆ కంపెనీలో ప్లాస్టిక్ ప్రింటింగ్‌తో పాటు దుస్తులు తయారీ చేస్తున్నట్లు డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఏకే జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినట్లు చెబుతున్నారు. బిల్డింగ్‌లోని రెండవ, మూడవ ఫ్లోర్‌లోకి అడుగుపెట్టే అవకాశం లేకుండా ఉన్నది. పై ఫ్లోర్లలో ఎవరైనా చిక్కుకున్నారో తెలిసేందుకు ఇంకా సమయం పడుతుందన్నారు.

## నేటినుంచి నగరంలో బోనాల సందడి



హైదరాబాద్,జూన్25: నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

## 'సర్పంచ్' ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల(సర్పంచ్) నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ మాధవి బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను సైతం పరిగణలోకి తీసుకున్నట్టు ధర్మాసనం తెలిపింది. అందులో భాగంగానే మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై గత కొన్నాళ్లుగా వాదనలు కొనసాగుతున్నాయి.

పిటిషనర్ల తరపు వాదనలు..

గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి.

తెలంగాణ ప్రభుత్వం తరఫున..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ..రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

ఈసీ, ప్రభుత్వ అభ్యర్థన..

మొత్తంగా.. ఎన్నికల నిర్వహణకు నెల రోజుల గడువు ఇవ్వాలని ప్రభుత్వం కోరగా.. ఎన్నికల సంఘం 60 రోజులు గడువు కోరింది. వాదనలు విన్న ధర్మాసనం జూన్ 23వ తేదీన తీర్పును రిజర్వు చేసింది. ఇవాళ ఆ తీర్పును వెల్లడించింది. కాగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి తెలంగాణ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దాంతో ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధనను గుర్తు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికలైనా పెట్టండి.. లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించండి అని పిటిషనర్లు వాదనలు వినిపించారు. పిటిషనర్లలో కొంతమంది పౌరులతో పాటు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు సమాచారం.

## కేసీఆర్ దమ్మెంటో ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు...



హైదరాబాద్ : కేసీఆర్ దమ్మెంతా అన్నది ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ వచ్చింది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అది మరిచిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం అని కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు.ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.

## నేటితో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు.. ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేసిన మోడీ




న్యూఢిల్లీ,దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటితో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైనా పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలా మందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు.

చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు.దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ "ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్ ఎ లీడర్" పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది.ది ఎమర్జెన్సీ డైరీస్‌లో మోడీ వ్యక్తిగత జీవితం.. రాజకీయ ప్రస్థానం.. రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడంలో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటి? అన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొ న్నారో.వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది.ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రా యాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావ వంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తే ఊరుకోం..



చెన్నై: దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేస్తే ఊరుకోం అంటూ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి గట్టి వార్నింగ్ ఇచ్చాడు తమిళ నటుడు సత్యరాజ్. మతం పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తే.. తమిళనాడులో అది పనిచేయదని సత్యరాజ్ తెలిపాడు.పవన్ కళ్యాణ్ ఇటీవల నాస్తికులు, సెక్యులరిస్టులపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. తమిళనాడులోని మధురైలో జరిగిన మురుగన్ మానాడు సభకు హాజరైన పవన్. ఈ సభలో అధికార డీఎంకే పార్టీపై విమర్శలు గుప్పించడంతో పాటు హిందువులు సనాతాన ధర్మం అంటూ తన పాత రాగాన్ని మళ్లీ మొదలుపెట్టాడు. అంతేగాకుండా పవన్ మాట్లాడుతూ.. నాస్తికులకు ఏ దేవుడినీ నమ్మాల్సిన అవసరం లేదు, కానీ మన దేశంలో సమస్య ఏమిటంటే నాస్తికులు హిందువులను ఎంపిక చేసుకుని టార్గెట్ చేస్తున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అయితే పవన్ కళ్యాణ్ మతం పేరిటా తమిళనాడులో చిచ్చుపెట్టాలని చూస్తున్నాడని ఇప్పటికే పలు మంత్రులు ఆరోపించారు.తాజాగా నటుడు సత్యరాజ్ కూడా పవన్ కామెంట్లపై స్పందిస్తూ.. దేవుడి పేరుతో తమిళనాడులో రాజకీయాలు చేస్తే ఊరుకోం అంటూ పవన్‌కి గట్టి వార్నింగ్ ఇచ్చాడు. పెరియార్ సిద్ధాంతాలను నమ్మిన తమిళ ప్రజలను మీరు మోసం చేయలేరు. మురుగన్ సభతో మమ్మల్ని మోసం చేశారు అనుకుంటే అది మీ తెలివి తక్కువ తనమే అవుతుందని.. తమిళ ప్రజలు తెలివైనవారని తమిళనాట మీ ఆటలు సాగవని సత్యరాజ్ విమర్శించారు.

## రహదారులు నీటమునగకుండా అన్ని శాఖలతో సమన్వయం



హైదరాబాద్: రహదారులు నీట మునగకుండా చూడడమే అందరి లక్ష్యం కావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. సమస్య ఎలా పరిష్కారం అవుతుందనే అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించిన శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తే సమస్యను చాలా వరకు పరిష్కారం చేయగలమన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే జీహెచ్ ఎంసీతో కలసి పని చేస్తున్న హైడ్రా ట్రాఫిక్ పోలీసు ఉన్నతాదికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీలు గజరావు భూపాల్, జోయిల్ డేవిస్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వి. పాపారావుతో పాటు హైడ్రా, ట్రాఫిక్ పోలీసు విభాగాలకు సంబంధించిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వరద ముప్పు ప్రభావం

ముందుగా వరద నీట మునిగిన ప్రాంతాలలో తలెత్తుతున్న సమస్యలను అధికారులు వివరించారు. రెండు గంటల పాటు వర్షం పడితే ఒక మీటరు ఎత్తున నీరు చెరువుల్లో చేరుతోందని ఇంతే మొత్తం వాటర్ బయటకు వెళ్లాలంటే వారం రోజులు పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో వరదను నిలువరించే చెరువుల నీటి మట్టంపైనా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ సూచించారు, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిష నరేట్ల పరిధిలో మొత్తం 349 ప్రాంతాలలో వరద ముప్పు ఉందని గుర్తించారు. వర్షం సమాచారం తెలియగానే ఈ ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఈ ప్రాంతాలకు దగ్గరలో చెరువులు, నాలాలు అనుసంధానమై ఉన్నాయా లేదా అనేది పరిశీలించాల న్నారు. వరద కాలువలు ఎక్కడైనా కుంచించుకుపోయినా, పూడుకు పోయినా ఆసమాచారం ఇస్తే వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే సికింద్రాబాద్లోని ప్యాట్నీ, చికోటీ గార్డెన్స్, చింతల బస్తీల మీదుగా సాగే వరద కాలువలను విస్తరి స్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు కబ్జాకు గురైతే వెంటనే తొలగించాలని కోర్టులు స్పష్టమైన తీర్పులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

3రోజుల్లో మాన్సూన్ ఎమర్జన్సీ బృందాలు:

51 హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలకు 150 మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్లు కూడా తోడవుతున్నాయని రంగనాథ్ చెప్పారు. సర్కిళ్ల వారీ జీహెచ్ ఎంసీ సిబ్బందితో కలిసి ఈ బృందాలు పని చేస్తాయన్నారు. వీటికి జలమం డలి, ట్రాఫిక్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు చెందిన సిబ్బంది కూడా తోడయితే.. నగరానికి వరద ముప్పు చాలావరకు తగ్గించవచ్చునన్నారు. 50 మేజర్ సమస్య ఉన్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి తొలుత ప్రయత్నిద్దామన్నారు. వర్ష సమచారంతో పాటు సమస్యల పరిష్కా రానికి తీసుకునే చర్యలు సమన్వయంతో సాగేందుకు వీలుగా వాట్సాప్ గ్రూప్లను ఏర్పా టు చేయాలని సూచించారు. బ్రేక్ డౌన్ అవు తున్న వాహనాలను పక్కకు తీయడానికి తగిన వాహనాలను ప్రాంతాల వారీ సమకూర్చుకో వాలని ట్రాఫిక్ విభాగం జాయింట్ సీపీలు కోరారు. నగరంలో ఏప్రాంతాల్లో వరద ముప్పు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తు తున్నాయో వివరించారు.

## 282 మంది భారతీయులతో ఇరాన్ నుంచి ఢిల్లీకి మరో విమానం..



న్యూఢిల్లీ, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయులను రప్పించేందుకు కేంద్రం 'ఆపరేషన్ సింధు' (ఆపరేషన్ సింధు) చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే స్వదేశానికి చేరుకున్నారు. ఇరాన్ (ఇరాన్) నుంచి భారతీయులతో బయల్దేరిన ప్రత్యేక విమానం బుధవారం తెల్లవారుజామున ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది.ఈ విమానంలో 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇరాన్ నుంచి ఇది 11వ విమానం అని. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ నుంచి మూడు విమానాల్లో దాదాపు 594 మంది భారత పౌరులు, నేపాల్, శ్రీలంక పౌరులను సురక్షితంగా తీసుకొచ్చినట్లు విదేశాంగ శాఖ. ఈ ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్, ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న దాదాపు 3180 మంది భారత పౌరులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు వివరించింది.

## సంపాదకీయం

**గురువారం 26-06-2025**

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

# ఎన్నికల పోరు.. బెంగాల్ పార్టీల జోరు



కోల్ కతా :పశ్చిమ బెంగాల్ 2026 లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. మతపరమైన ఉద్రిక్తతలు, అలజడుల నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, మళ్లీ పునరుజ్జీవన దశలో ఉన్న వామపక్షాలు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఉపాధ్యాయుల సమ్మె, గూరా?లాండ్ టెరిటోరియల్ అడ్మినిస్ట్రేషన్ పై చర్చ, కేంద్ర బిజెపి మంత్రుల ఉన్నత స్థాయి సమావేశాలు చర్చకు కీలకం కానున్నాయి. బెంగాల్‌లో భారీగా పుంజుకున్న బిజెపి గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఎంతో ఎదిగింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలో టిఎంసి ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ, బలమైనశక్తిగా అవతరించింది. 2014లో కేవలం 4.6% ఉన్న ఓట్ల వాటాను 2019 నాటి లోక్‌సభ ఎన్నికల నాటికి 40.7 శాతానికి పెంచుకోగలిగింది. 42 లోక్‌సభ స్థానాల్లో ఏకంగా 18 స్థానాలను గెలుచుకుంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 స్థానాలను గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. 2019 నుంచి బిజెపి పార్టీ స్థిరంగా మెరుగవుతోంది.40 శాతంగా ఉన్న ఓటర్ల మద్దతును మరో 10% పెంచుకోవడం ద్వారా 2026 అసెంబ్లీ ఎన్నికలలో టిఎంసిని చిత్తుచేస్తుందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 2025లో అంచనా వేశారు. బిజెపి ఎదుగుదలకు ప్రధాన కారణం హిందూ ఓటర్లపై దృష్టి (%ఖీశీఎబం జశీవతీం%) పెట్టడం. మతపరమైన వ్యూహాలు అనుసరించడం, అలాగే బ్రాహ్మణులు, కాయస్థ వంటి అగ్ర వర్ణాలను, సనాతనీయులను ఆకట్టుకోవడం. 294 సీట్లు ఉన్న అసెంబ్లీలో మెజారిటీ సాధించాలంటే, 148 సీట్లు తప్పనిసరి. ప్రతిపక్ష నేత సువేందు అధికారి నేతృత్వంలోని పార్టీ 5% ఫార్ములా అనుసరిస్తూ, కీలకమైన ఓటర్ల శాతాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని 80 వేల పోలింగ్ బూత్‌లలో ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాలను మినహాయించి, 57 వేల పోలింగ్ బూత్‌లను లక్ష్యంగా పెట్టుకుని, అట్టడుగు స్థాయినుంచి పార్టీని బలోపేతం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేసింది.అయితే బిజెపి బెంగాల్‌లో పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. సుకాంత మజుందార్, సువేందు అధికారి, దిలీప్ ఘోష్ వంటి కీలక నాయకుల మధ్య విభేదాలు, అంతర్గత పోరు పార్టీ ఐక్యతను బలహీనపరుస్తున్నాయి. టిఎంసిపై వచ్చిన స్కామ్ ఆరోపణలు, ఉపాధ్యాయ నియామక కుంభకోణం, దానికి వ్యతిరేకంగా ఎగసిన నిరసనలను బిజెపి పార్టీ తనకు అనుకూలంగా మరల్చుకోలేకపోయింది. 2024లో ఆర్జికర్ మెడికల్ కాలేజీలో డాక్టర్‌పై అత్యాచారం, హత్యపై ప్రజలలో చెలరేగిన ఆగ్రహాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమైనందుకు విమర్శలపాలైంది. అంతే కాకుండా బిజెపి హిందూత్వ కథనం బెంగాల్‌లో సాంస్కృతికంగా ఉన్న ఉదారవాద భద్రలోక్ పై ప్రభావం చూపలేకపోయింది. టిఎంసి సంక్షేమ పథకాలపట్ల ఆకర్షితులైన గ్రామీణ ఓటర్లను ఆకట్టుకోవడానికి కష్టపడుతోంది. 2016 స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సి) నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకల వల్ల 2014 లో సుప్రీంకోర్టు దాదాపు 26 వేల పాఠశాల టీచర్ల ఉద్యోగాలను రద్దుచేయడంతో అశాంతి చెలరేగింది. మాజీ ఉపాధ్యాయుడు ప్రబీర్ కర్మాకర్ వంటి రిటైర్డ్ ఉపాధ్యాయులు కొత్తగా పరీక్షలు లేకుండా టీచర్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కోల్‌కతాలో రాష్ట్ర సచివాలయానికి ర్యాలీగా వెళ్తున్న 50 మందికి పైగా టీచర్లను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అలజడి చెలరేగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో టిఎంసి ప్రభుత్వంపై వ్యతిరేక చెలరేగింది. విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన స్కామ్‌కు నిరసనగా బిజెపి శాసన సభ్యులు 2025 జూన్‌లో అసెంబ్లీనుంచి వాకౌట్ చేసారు. అయితే దీనిని స్పీకర్ బిమన్ బెనర్జీ తప్పుపట్టారు. కేసు కోర్టులలో ఉన్న దృష్ట్యా సభలో చర్చించడం సాధ్యం కాదన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వల్ల ఇక్కట్ల పాలైన ఉపాధ్యాయులకు వ్యక్తిగత హెూదాతో మద్దతు ఇస్తానని మమతా బెనర్జీ హామీ ఇచ్చినా, అశాంతి పూర్తిగా చల్లారలేదు. టీచర్ల ఆగ్రహాన్ని తనకు అనుకూలంగా మళ్లించడానికి బిజెపి ప్రయత్నించింది. సంక్షోభాన్ని పరిష్కరించేందుకు టిఎంసి చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా కోల్‌కతాలో నిరసనలు కూడా నిర్వహించింది. కానీ, దాని ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. కేంద్ర బిజెపి మంత్రులు, ఎన్ఆర్ఐ డాక్టర్ల సమావేశం మరో ముఖ్య పరిణామం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో సహా కేంద్ర బిజెపి మంత్రులు పార్టీ ప్రతిష్ఠను పెంచేందుకు ప్రవాస భారతీయ డాక్టర్ల (ఎన్ఆర్ఐలు) తో చర్చలు జరిపారు. 2025 జూన్‌లో అమిత్ షా కోల్‌కతా పర్యటనలో భాగంగా ఎన్నికల వ్యూహాలపై దృష్టిపెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, సువేందు అధికారితో రహస్య సమావేశం నిర్వహించారు. ఎన్ఆర్ఐ డాక్టర్ల సమావేశం వివరాలు పెద్దగా తెలియకపోయినా, బిజెపి డయాస్పోరా వర్గాలకు చేరువకావడంలో ఇది కొంత సహాయపడుతుంది. అమిత్ షా పర్యటనలో మతపరమైన అంశాలను ప్రస్తావించారు. వక్ఫ్ చట్టం సవరణపై టిఎంసి వ్యతిరేక ఎంతవరకూ ప్రభావం చూపుతుందని ప్రశ్నించారు. 2026లో మమతా బెనర్జీ పార్టీని ఏ మేరకు అధికారం నుంచి తప్పించగలం అన్న అంశాన్ని అంచనా వేశారు. షా ప్రయత్నం హిందూ– ముస్లింల మధ్య అంతరాలను పెంచే బిజెపి వ్యూహాన్ని తేటతెల్లం చేస్తోంది. అయితే ఈ వ్యూహం ఎన్నికల్లో లాభించింది. కానీ బెంగాల్‌లోని టిఎంసికి కీలక ఓటు బ్యాంక్‌గా ఉన్న 27 శాతం ముస్లిం జనాభాను పూర్తిగా బిజెపికి దూరం చేసే ప్రమాదం ఉంది. డార్జిలింగ్ హిల్స్‌లలో ప్రత్యేక గూరా?లాండ్ రాష్ట్రం కోసం డిమాండ్ వివాదాస్పద అంశంగా నిలిచిపోయింది. బిజెపి గూరా? జనముక్తి మోర్చా (జిజెఎం)కు మద్దతు ఇస్తూ 2009 నుంచి డార్జిలింగ్ లోక్‌సభ స్థానాన్ని గెలుచుకుంటోంది. కానీ, గూరాలాండ్‌ను అందించలేకపోయింది.దీంతో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఫలితంగా 2020లో జిజెఎం నాయకుడు బిమల్ గురుంగ్ ఎన్‌డిఏ నుంచి వైదొలగి టిఎంసితో పొత్తుపెట్టుకున్నాడు. 2020 అక్టోబర్‌లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ గూరా?లాండ్ సమస్యలపై త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటుకు సిద్ధమైంది. రాష్ట్రం ఏర్పాటు ప్రతిపాదనపై టిఎంసి అభ్యంతరం వ్యక్తం చేయడంతో జిటిఎపై దృష్టి పెట్టింది. ఎన్నికల సమయంలో గూరా? ఆకాంక్షలకు మద్దతు ఇచ్చి, తర్వాత వెనక్కి తగ్గడంతో బిజెపి విశ్వసనీయత కోల్పోయింది. ప్రత్యేక గూరా?లాండ్ రాష్ట్రం సాధ్యం కాదని దిలీప్ ఘోష్ 2020లో చేసిన ప్రకటన హిల్ ప్రాంతంలో ఓటర్లను బిజెపికి మరింత దూరం చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గూరా?లు దూరం కావడం వల్ల బిజెపి ఉత్తర బెంగాల్‌లో తన పట్టుకోల్పోవచ్చు. గూరా?లకు రాష్ట్ర హెూదా కల్పిస్తే, బెంగాల్ మైదాన ప్రాంతాల ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది.

# ఆపరేషన్ తమిళనాడు..! గత కొన్నేళ్లుగా బీజేపీ టార్గెట్ ఇదేనని చెప్పాలి

చెన్నై:దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు పాలిటిక్సే వేరు. జాతీయ పార్టీలకంటే ఇక్కడ ప్రాంతీయ పార్టీల హవానే ఎక్కువ. అందుకే.. కేంద్రంలో ఏ నేషనల్ పార్టీ పవర్‌లో ఉన్నా.. తమిళనాట మాత్రం అయితే డీఎంకే, లేదంటే అన్నాడీఎంకే అన్నట్లుగానే ఇప్పటివరకు రాజకీయం సాగింది. అలాంటి చోట ఈసారి పాగా వేయాలని భావిస్తున్నారు కమలనాథులు. 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయాలను హీటెక్కిస్తున్నారు కాషాయ పార్టీ నేతలు. ఇందులో భాగంగానే ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ అధినేత, సినీ నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపారన్న మాట ఆఫ్‌లైన్లో విన్పిస్తోంది. కమలం అధినాయకత్వం ప్లాన్‌లో భాగంగానే పవన్ మధురైలో పర్యటించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పేరుకు మురుగన్ భక్తుల మహానాడులో పవన్ పాల్గొన్నా ఆయన చేసిన హిందూత్వ ప్రసంగమే ఇందుకు నిదర్శనమన్న కామెంట్లు విన్పిస్తున్నాయి.

**హిందూత్వను బలంగా వినిపిస్తున్న జనసేనాని**

అంతా ఊహించినట్లుగానే సభా వేదికపై నుంచే హిందూత్వ వాదాన్ని మరోసారి బలంగా విన్పించారు పవన్ కల్యాణ్. పదహారేళ్ల వయసులోనే తాను శబరిమల వెళ్లినట్లుగా తెలిపారు పవన్. ఇంట్లో విభూతి పెట్టుకొని మరీ బడికి వెళ్లేవాడినని చెప్పుకొచ్చారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని.. అలాగే హిందువు అయినందుకు ఎంతో గర్వపడతానంటూ లక్షలాదిగా వచ్చిన భక్తుల మధ్య ప్రకటించారు పవన్. మార్పు రావాలంటే ధైర్యం ఉండాలంటూ ఇదే వేదికపై నుంచి గర్జించారు పవన్. అసలు మురుగనే తొలి విప్లవనాయకుడని, ఆయనకు బేధభావం లేదన్నారు. అందరూ సమానమేనన్నారు పవన్. ఎలుకల సంఖ్య ఎంత ఉన్నా నాగుపాము గట్టిగా శబ్దం చేస్తే వాటంతటవే పరుగు తీస్తాయన్నారు. ఈ నమ్మకంతోనే మార్పు వస్తుందని కచ్చితంగా తాను నమ్ముతానన్నారు పవన్. మురుగన్ భక్తుల మధ్య ఏపీ డిప్యూటీ సీఎం పవన్ చేసిన ఈ కామెంట్ల పైనే డీఎంకే భగ్గుమంటోంది. ఏ ప్రయోజనాలు ఆశించి తమిళనాడులో నిర్వహించిన కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌ను ఆహ్వానించారని బీజేపీకి ప్రశ్నలు సంధిస్తోంది డీఎంకే.

**బీజేపీ సౌత్‌లో గట్టి పట్టున్నది కర్ణాటకలోనే**

కేవలం ఇప్పుడే కాదు.. కొన్ని రోజుల క్రితం సైతం పవన్ కల్యాణ్ తమిళనాడులో పర్యటించారు. వన్ నేషన్ %–% వన్ ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా తమిళనాడులో పర్యటించిన ఆయన.. డీఎంకేను ఉద్దేశిస్తూ ఘాటైన వ్యాఖ్యలే చేశారు. జమిలీ ఎన్నికలను డీఎంకే అధినేత కరుణానిధి కోరుకున్నారని..కానీ, ఇప్పుడు అవే ఎన్నికలను ఆయన కుమారుడు స్టాలిన్ వ్యతిరేకిస్తున్నారంటూ ఫైరయ్యారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కారణంగా ప్రాంతీయ పార్టీలకు దెబ్బ తగులుతుంది అన్న విమర్శలను ఈ సందర్భంగా కొట్టిపారేశారు పవన్ కల్యాణ్. దక్షిణాదిలోని తమిళనాట పాగా వేయాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు కాషాయ పార్టీ నేతలు. కానీ, వాళ్ల ప్లాన్లు మాత్రం పెద్దగా వర్కవుట్ కావడం లేదనే చెప్పాలి. నిజానికి%ఝ% సౌత్‌లో బీజేపీకి బాగా పట్టున్నది ఒక్క కర్ణాటకలోనే. ఇప్పటికే పలుమార్లు అక్కడ సొంతంగానూ, మిత్ర పక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. పైగా యడ్యూరప్ప లాంటి దిగ్గజ నేతలు ఆ పార్టీలో ఉండి రాష్ట్ర రాజకీయాలను కొన్నేళ్ల పాటు శాసించారు.



**ఏపీలో అధికార భాగస్వామిగా ఉన్న కమలం పార్టీ**

ఇక, రెండు తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కట్టుగా 2024 ఎన్నికల్లో పోటీ చేసి బంపర్ విక్టరీ కొట్టాయి. దీంతో.. ఏపీలోనూ కమలం పార్టీ అధికారంలో ఉన్నట్లుగానే భావించాలి. తెలంగాణలో మాత్రం కమలం పార్టీకి చెప్పుకోదగిన స్థాయిలోనే సంఖ్యా బలముంది. ప్రధానంగా ఆ పార్టీ తరపున 8 మంది ఎంపీలున్నారు. అసెంబ్లీలోనూ 8 మంది ఎమ్మెల్యేలున్నారు. 2018 ఎన్నికలతో పోలిస్తే 2023లో బీజేపీ చాలా బలపడింది. కానీ, అధికారం అంటారా ఇప్పుడప్పుడే కష్టమనే అభిప్రాయం ఆ పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతోంది. మరో దక్షిణాది రాష్ట్రమైన కేరళలో కమలనాథుల ప్రభావం అంతంత మాత్రమే. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేరళ నుంచి కేవలం ఒకే ఒక్క ఎంపీ స్థానం గెలిచింది బీజేపీ. ప్రముఖ మలయాళ నటుడు సురేష్ గోపి త్రిస్సూర్ నుంచి విజయం సాధించి కేంద్ర మంత్రి వర్గంలో చోటు సంపాదించారు.

**ద్రవిడ గడ్డపై పట్టుకోసం కమలనాథుల ఆరాటం**

ఇలా దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో తనదైన ప్రభావం చూపిస్తున్న బీజేపీకి ద్రవిడ గడ్డపై మాత్రం పట్టు చిక్కడం లేదు. వాస్తవానికి 2014 ఎన్నికల వేళ%ఝ% నాటి ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఉన్న నరేంద్రమోడీ స్వయంగా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత ప్రధానిగా మోడీ అయిన తర్వాత కూడా ఇరువురి మధ్యా మంచి స్నేహమే నెలకొంది. కానీ, రజనీకాంత్ మాత్రం కమలనానికి మద్దతు ఇవ్వలేదు. దీంతో.. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం అన్నామలైని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడ్ని చేసింది. దీంతో.. ఆయనా దూకుడుగా వ్యవహరించారు. కానీ, ఫలితం మాత్రం పెద్దగా రాలేదు.ఇలాంటి వేళ 2026 ఎన్నికల నాటికి తమిళనాడు అసెంబ్లీలో చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించాలంటే హిందూత్వ అజెండాను మరింత ఉధృతంగా విన్పించే నాయకులైతేనే బెటర్ అన్నట్లుగా కాషాయ పార్టీ నేతలు ఆలోచించినట్లు సమాచారం. అన్ని రకాలుగా ఆలోచించి చివరకు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపినట్లుగా తెలుస్తోంది. గత కొన్నాళ్లుగా సనాతన ధర్మం గురించి గట్టిగా తన వాయిస్ విన్పిస్తున్న పవన్‌ను ట్రంప్ కార్డుగా ఉపయోగించి మురుగన్ భక్తులను ఆకట్టుకోగలిగితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మైలేజ్‌తోపాటు సీట్లు వస్తాయన్నది కమలనాథుల ఆలోచనగా తెలుస్తోంది. చూడాలి మరి.. బీజేపీ ప్లాన్ ఎంతవరకు వర్కవుటవుతుందో.

# మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక

హైదరాబాద్, హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడించింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.

# రియల్ మోసంలో వైకాపా నేత తనయుడు

ఒంగోలు, రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన విజయవాడ వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కుమారుడు లక్ష్మీ విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్కీంల పేరుతో విజయ్ చీటింగ్‌కు పాల్పడ్డాడు ఏపీ ఇన్ ఫ్రాన్ పేరుతో 22 రకాల ప్రాజెక్టుల పేర్లు చెప్పి కోట్ల రూపాయలు వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. అయితే పెట్టుబడి పెట్టిన వారికి ప్లాట్లు ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డాడు. కాలం గడుస్తున్నప్పటికీ తమకు ప్లాట్లు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు ఒంగోలులో లక్ష్మీ విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దాదాపు 200 మంది బాధితులను లక్ష్మీ విజయ్ కుమార్ మోసం చేసినట్లు తెలుస్తోంది. వెయ్యి కోట్లు టర్నోవర్ ఉన్న పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అంటూ జోరుగా ప్రచారం చేశాడు. ఎత్తైన భవనాలు, ఆకర్షణీయ వెంచర్లను చూపి ప్రజలను ఆకర్షించే ప్రకటనలు చేశాడు. పథకాల పేరుతో దగా చేసిన వైనం బయటపడింది. అమ్మకాలు అద్భుతంగా ఉన్నాయంటూ మోసం చేసి ప్రజల నుంచి కోట్లలో వసూలు చేశాడు. విజయ్ కుమార్‌ను నమ్మి అద్భుతమైన ప్లాట్లు సొంతమవుతాయని భావించిన బాధితులు తమ దగ్గర ఉన్నదంతా పెట్టుబడిగా పెట్టేశారు. అయితే ఎన్ని రోజులైనా విజయ్ కుమార్ ప్లాట్లు ఇవ్వకపోవడంతో అతడిని నిలదీశారు. అడిగిన వారిని వాట్సప్ గ్రూపుల్లో తొలగించి, కార్యాలయానికి రాకుండా ఆంక్షలు విధించాడు విజయ్. స్కీమ్–1లో రూ.2 నెలవారి వడ్డీ, స్కీమ్–3లో రూ.3 వడ్డీ మూడు నెలలకు ఒకసారి చెల్లింపులు అంటూ చేతులెత్తేశాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వం కూడా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి లక్ష్మీ విజయ్‌ను అరెస్ట్ చేసేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కేసు నమోదు అవడంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ చివరకు ఒంగోలులో విజయ్ కుమార్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఇంకా తగ్గలేదు...

ఇస్లామాబాద్:పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సైనిక చర్య చేపట్టకముందు తీసుకున్న పలు దౌత్యపరమైన నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందం రద్దు అంశం ఒకటి. దీంతో.. త్వరలో పాక్ గొంతెండుతుందనే కామెంట్లు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో.. పాక్ లో ఈ మేరకు ఆందోళనలు రేగుతున్నాయని అంటున్నారు. ఈ సమయంలో పాక్ కు నీరివ్వకపోతే భారత్ పై యుద్ధమే అంటూ ప్రగల్భాలు పలుకుతోంది పాక్!అవును... సింధు జలాల ఒప్పందం కింద తమకు న్యాయంగా రావాల్సిన నీటి వాటా ఇచ్చేందుకు భారత్ నిరాకరిస్తే తమ దేశం యుద్ధానికి వెళ్తుందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధినేత బిలావల్ భుట్టో జర్దారీ హెచ్చరించారు. ఇదే సమయంలో... సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలనే భారత్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా భారతదేశానికి రెండు ఎంపికలు ఉన్నాయని చెప్పిన బిలావల్... జలాలను న్యాయంగా తమతో పంచుకోవడం.. లేదంటే, తాము సింధు పరివాహక ప్రాంతంలోని ఆరు నదుల నుంచి నీటిని తీసుకుంటామని చెప్పారు. సింధూ నదీ జలాల ఒప్పందం ఇప్పటికీ అమలులోనే ఉందని ఆయన అన్నారు. నీటిని ఆపే బెదిరింపు ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం చట్టవిరుద్ధమని చెప్పుకొచ్చారు.ఇదే క్రమంలో... పాకిస్థాన్ తో చర్చలకు భారత్ నిరాకరిస్తే, ఉగ్రవాదంపై సమన్వయం లేకపోతే, రెండు దేశాలలో హింస మరింత తీవ్రమవుతుందని చెప్పిన బిలావల్.. రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని భారత్ ఓ ఆయుధంగా ఉపయోగిస్తోందని విమర్శించారు. కశ్మీర్ సమస్యను ప్రపంచ వేదికపై లేవనెత్తడంలో పాకిస్థాన్ విజయం సాధించిందని చెప్పుకున్నారు.కాగా... ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో

# స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

న్యూఢిల్లీ, కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్- ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

# మైలేజ్ వస్తుందా?

అమరావతి,నిజానికి చంద్రబాబుది బాహుబలి ఐడియా. ఆయన రాయి రాయి కొట్టుకుంటూ పోరు. ఒక్క దెబ్బతో కొడితే కొండ ఎలా పిండి అవుతుందో చేసి చూస్తారు. ఈ విషయంలో ఆయన ఇప్పటి వరకూ చేసిన కృషి చాలానే ఉంది. మీరు కావాలంటే చూడండి ఆయన సీఎం అయిన తొలి నాళ్లలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ని వెంటపడి మరీ ఒకే ఒక్క ప్రజంటేషన్ ఇచ్చి.. ఏకంగా ఆ కంపెనీ ఆఫీసు హైదరాబాద్ వచ్చేలా చేశారు. తర్వాతి కాలంలో హైదరాబాద్ కి ఎన్నో సాఫ్ట్ వేర్ కంపెనీలు రావడం మాత్రమే కాదు.. ఇక్కడే సత్యం వంటి అతి పెద్ద కంపెనీగా ఎదగడం మనకు తెలిసిందే.అయితే ఇదే సత్యం కంపెనీని వైయస్ హయాంలో చావు దెబ్బ తీసి ఎదగనీకుండా చేశారు. అదే మీకు కర్ణాటకలో బెంగళూరు బేస్ చేసుకుని.. ఏర్పడ్డ ఇన్ఫోసిస్ ఇంకా పదిలంగా ఉంది. కారణం అక్కడ ఇలాంటి దెబ్బ కొట్టుడు వ్యవహారం లేక పోవడమే. తర్వాత హైదరాబాద్ బెంగళూరుతో సమానంగా సాఫ్ట్ వేర్ హబ్ గా ఎదిగిన విధం ప్రపంచమంతా చూసింది. ప్రస్తుతానికి వస్తే ఇదే ఏపీని మైక్రోసాఫ్ట్ ఫౌండేషన్ సాయంతో.. ఒక ఏఐ హబ్ గా తయారు చేసే విధంగా.. ప్రయత్నాలు సాగుతున్నాయ్. దావోస్ కి వెళ్లి అక్కడేమీ సాధించలేక పోయారని కామెంట్ చేశారప్పట్లో ఇదే వైసీపీ నేతలు. తర్వాత దాని రిజల్ట్ ఇప్పుడు చూస్తూనే ఉన్నాం. కారణం దావోస్ లో గేట్స్ ఫౌండేషన్ తో జరిగిన చర్చలకు సంబంధించిన అంశాలే నేడు ప్రతిఫలిస్తున్నాయి. ఇప్పటికే ఏపీ డ్రోన్ హబ్ గా ఎదుగుతోంది. నెక్ట్స్ స్టెప్ ఏఐ హబ్ గానూ ఎదగడమే టార్గెట్ గా పెట్టుకుంది కూటమి ప్రభుత్వం. ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ వచ్చేసింది. ఇదొక ముందడుగు.ఇక పోతే పీ- 4 ద్వారా జరిగే విచిత్రాలను వచ్చే రోజుల్లో ఈ ప్రపంచం చూడబోతుంది. ఇదొక ఇంటర్నేషనల్ థియరీ. కావాలంటే మీరు చూడండి సంపన్న దేశాలు, హ్యాపీయెస్ట్ కంట్రీస్ లో ఈ విధానాలు ఫాలో అవుతుంటారు. మనం బాగా అబ్జర్వ్ చేసినట్టయితే ఈ విషయం క్లియర్ కట్ గా తెలుస్తుంది. అక్కడ ఆహారం విచ్చలవిడిగా పడేస్తామంటే ఒప్పుకోరు. కారణమేంటో తెలుసా? అది ఎందరో కష్టపడి తయారు చేసింది. కాబట్టి ఫుడ్ వేస్ట్ చేయడం అంటే పండించిన వారిని అగౌరవ పరచడమే అవుతుందని వారిస్తారు. సరిగ్గా అలాగే ఒక వ్యక్తి ఎదుగుదలలో తెలిసీ తెలీకుండా ఒక సమాజం సహాయతా గుణం దాగి ఉంటుంది. వారు అనుకున్న విధంగా ఎదిగాక.. ఆ సమాజానికి తిరిగి ఇవ్వడం అన్నదొక రూట్ మ్యాప్ ఏర్పాటు చేస్తే తద్వారా వారు ఆ రూట్ ఫాలో అయ్యి.. పది మందికి సాయం చేస్తారు. వీరిలో కొందరు ప్రభుత్వ గుర్తింపు కోసమైనా, సమాజంలో గౌరవం కోసమైనా.. కష్టంలో ఉన్న వారికి హెల్ప్ చేయాలన్న భావనకు వస్తారు. దీన్నే బాబు ఇంప్రూవ్ చేశారు. ఆ దిశగా వచ్చే రోజుల్లో మరింత ఫలితాలు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

ఎవరి కోసం చేశారు?

లాస్ట్ కి అక్కడేం జరుగుతోంది? దాని ద్వారా లభించిందేంటి? జనం తమకిచ్చిన మేట్స్ లాక్కుని పీక్కుని వెళ్లడం తప్ప.. అన్న దగ్గర ఈ ఫ్యాను బుర్రలు ఆగిపోతున్నాయి.కానీ, బాబు బేసిక్ థియరీ అది కాదు. అసలాయన విచ్చల విడి ఖర్చు ఎప్పుడూ పెట్టరు. అదంతా కూడా ఒక పెట్టుబడే. ఇలా చేయడం వల్ల త్రూ మోడీ ద్వారా అది నేషనల్ న్యూస్ అవుతుంది. అంతే కాకుండా ప్రపంచం మొత్తం జూన్ 21ని ఇంటర్నేషనల్ గా యోగాడేగా ఫాలో అవుతుండటం వల్ల.. అది ఇంటర్నేషనల్ న్యూస్ గానూ ఎస్టాబ్లిష్ అవుతుంది. దీంతో ప్రపంచ మార్కెట్ని ఏపీ నిర్వహణా సామర్ధ్యంతో విశేషంగా ఆకర్షించవచ్చు. మన ఎగ్జిక్యూషన్ కెపాసిటీ ఏంటో తెలుస్తుంది.ఇక్కడ మరో రెండు ముఖ్య మైన విషయాలు సైతం గుర్తించాలి. మొదట మోడీ ఏపీకి ఎంతో చేస్తున్నారు. అందులో భాగంగా విశాఖ ఉక్కుకు ప్యాకేజీనివ్వడం, రైల్వే జోన్ కి గ్రీన్ సిగ్నల్, ఇంకా పోలవరం నిధులు ఇలా కేంద్రం నుంచి ఏపీకి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. రాజధాని అమరావతి విషయంలోనూ పూర్తి సహాయ సహకారాలు అందుతున్నాయి. దీనంతటికీ కారణం ప్రధాని మోడీ. ఆయన మనకంటూ ఇంత చేస్తుంటే.. ఆయనకు ఇష్టమైనవి చేయడంలో తప్పు ఏంటన్నది ఒక వాదన.అయితే ఇందులో రెండో యాంగిల్ ఏంటంటే.. మీరు కావాలంటే చూడండి.. మొన్న యూఎస్ లో ట్రంప్ ఆర్డర్ ఒకటి తెచ్చారు. దీని ముఖ్య ఉద్దేశం అక్కడ ఔషధ ధరలు తగ్గించడం. అయితే, ఇక్కడే రెండు భిన్న మైన వాదనలు వినిపించాయి. అదేంటంటే.. అత్యధిక ధరలు ఔషధాలకు వెచ్చిస్తే మంచి వైద్యం అందుతుంది. ఇది బేసిగ్గా అమెరికన్లు నమ్మే థియరీ. అయితే ఇక్కడ మరో గొప్ప వాదన ఏంటంటే.. అసలు మందులతో అవసరం లేకుండా యోగా, వ్యాయామం తదితరాలు ప్రజలు విరివిగా అలవాటు చేసుకుంటే.. ఔషదాలను వాడకుండా చేయొచ్చన్నది ఒక ఆలోచన వెలుగు చూసింది. దీన్నిబట్టీ చూస్తే జనారోగ్యం కాపాడ్డంలో భాగంగా ఇదొక బెస్ట్ మెథడ్. ఇవేవీ గుర్తించకుండా రాజకీయ ఆరోపణలు కరెక్టేనా? అన్నదొక ప్రశ్న. మొన్న దావోస్ వెళ్లినపుడు మిస్ అయ్యింది ఈ ఎగ్జిబిటరీ థియరీనే. హైదరాబాద్ బీభత్సమైన స్టాల్ పెట్టి ఎగ్జిబిట్ చేసింది. మన దగ్గర అందుకు స్కోప్ లేకుండా పోయింది. ఇలాంటి స్కోప్ లేనపుడు కల్పించాలన్నది బాబు ఆలోచన. దీంతో వచ్చే యోగాడేని దృష్టిలో పెట్టుకుని గిన్నిస్ రికార్డ్ ప్రోగ్రాం ప్లాన్ చేద్దామనుకున్నారు. అనుకున్నది అనుకున్నట్టుగానే చేశారు. మొత్తం మీద ప్రొగ్రామ్ ని భారీ ఎత్తున సక్సెస్ చేశారు.ఈ డబ్బు ఒక పథకానికి ఇవ్వొచ్చు. కాదనడం లేదు. అలాగని ఏ పథకాలకూ డబ్బు ఆపడం లేదుగా.. మొన్నంటే మొన్న భారీ ఎత్తున అమ్మకు వందనం డబ్బులు పడి.. ఇంటిల్ల పాది ఎంత మంది పిల్లలున్నారో.. వాళ్లందరికీ డబ్బులు పడ్డ పరిస్థితులున్నాయి.

# స్థానిక ఎన్నికల్లో మోదీ మంత్రం పనిచేస్తుందా?



సీఎం రేవంత్ తెలివిగా బనకచర్ల అంశంలో బీజేపీని, బీఆర్ఎస్ ని కార్నర్ చేసేశారనే చర్చ పొలిటికల్ సర్కిల్లో బలంగా సాగుతోంది

హైదరాబాద్, బీజేపీ స్థానిక సంస్థలను ఎలా ఎదుర్కొందామనే మల్లగుల్లాలు పడుతుందా? అధికార, ప్రతిపక్ష పార్టీలకు కౌంటర్ అటాక్స్ ఇవ్వలేనీ నేతల తీరు స్థానికతలో పనిచేస్తుందా..? స్థానిక ఎన్నికల్లో సత్తా చాటడమేమో కానీ దిక్కుతోచని స్థితిలో నుంచి రాష్ట్ర నాయకత్వం బయట పడుతుందా..? మోడీ 3.%ూ%. 11 ఏండ్ల పాలన ఫార్ములా తెలంగాణలో పని చేస్తుందా..? చూద్దాం.

బీజేపీ నెక్ట్స్ టార్గెట్‌గా స్థానిక ఎన్నికలు

పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటిన కాషాయ పార్టీ %చీజు నూ=-+జు% స్థానిక సంస్థల ఎన్నికలుగా ఫిక్స్ చేసుకుంది. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల దూకుడుకు చెక్ పెట్టినట్లే.. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని ప్రణాళికలకు పదును పెడుతోంది. బీజేపీ 11 ఏండ్ల పాలనలో మోడీ ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల వల్ల, సంక్షేమ పథకాల వల్లే గ్రామీణ ప్రాంత అభివృద్ధి సాధ్యమైందనేది ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే యోచనలో కాషాయ పార్టీ వర్గాలున్నాయి. మోడీ 3.0 ఫార్ములా గత పార్లమెంట్ ఎన్నికల్లో సక్సెస్ అయ్యేందుకు ఒక కారణంగా పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఇక ఇదే ఫార్ములా గత ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బాగా పనిచేసిందని, అదే జోష్ తో మోదీ 11 ఏండ్ల 3.0 ఫార్ములాను వచ్చే ఎనికల్లోనూ అప్లై చేసి స్థానిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించేందుకు కసరత్తులు మొదలు పెట్టారు.

స్థానిక ఎన్నికలపై రాష్ట్రా బీజేపీ వర్క్ షాప్

అందులో భాగంగానే స్థానిక ఎన్నికలపై రాష్ట్రా బీజేపీ వర్క్ షాప్ నిర్వహించుకుంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వర్క్ షాప్ లో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు, రాష్ట్ర పదాధికారులు, జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పొలిటికల్ వ్యవహారాల ఇంచార్జీ అభయ్ పాటిల్, బీజేపీ సంస్థాగత రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ సునీల్ బన్సల్ హాజరయ్యారు. స్థానిక ఎన్నికలు, జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక, బనకచర్ల, కాళేశ్వరం వంటి అంశాలతో పాటు ప్రస్తుత రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యక్రమాలపై రాష్ట్ర ఇంచార్జుల దశ- దిశ నిర్దేశం చేశారు.

ఏపీకి భారీ కేటాయింపులు, తెలంగాణకు గుండు సున్నా

ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవున్నామనే సంకేతాలు ఇస్తున్నారు సంఘ్ పరివార్ సభ్యులు. అయితే మోదీ పాలనపై పెరుగుతున్న వ్యతిరేకత నుంచి బయటపడ్లేక పోతున్నారనే మాట వినిపిస్తోంది. మోడీ 3.0 లో మాత్రం పొరుగున్న ఉన్న ఆంధ్రప్రదేశ్ కు భారీగా కేటాయింపులు చేసి తెలంగాణకు నిధులు ఇవ్వడకపోవడంతో బీజేపీపై తెలంగాణలో వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నేతలు రోజూ రాష్ట్ర నిధుల అంశంలో బీజేపీని విమర్శనాస్త్రాలతో ఇరుకున పెట్టే ప్రయత్న చేస్తున్నారు. మోడీ 11 ఏండ్ల పాలనలో తెలంగాణకు గాడిద గుడ్డు అంటూ పెద్ద ఎత్తున బీజేపీ డొల్ల తనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రేవంత్ సర్కార్ స్ట్రాటజీ సక్సెస్ అయ్యిందనే టాక్ ఉంది. ఇక తాజాగా కాళేశ్వరం, అంశంలో ఈటల వ్యవహారం తలనొప్పిగా మారినట్టు తెలుస్తోంది. బనకచర్ల విషయంలో అటు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించలేక, ఇటు సొంత తెలంగాణ ప్రయోజనాలకు అడ్డు చెప్పలేక ముందు నుయ్యి- వెనక గొయ్యి లాంటి పరిస్థితి.

కాంగ్రెస్‌కి కౌంటర్ ఇవ్వలేని స్థితిలో బీజేపీ లీడర్స్

ప్రస్తుతం కాంగ్రెస్ నేతల విమర్శలకు కౌంటర్ అటాక్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో బీజేపీ నేతలు ఉన్నారు. ఒకరిద్దరు నేతలు మినహాయిస్తే ఇతర నేతలెవరూ దీనిపై నోరు మెదపడం లేదు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కౌంటర్లు తప్పితే ఇతర నేతలెవరూ కౌంటర్ అటాక్స్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారనిధి ఆ పార్టీ అంతర్గత వర్గాల సమాచారం.. మిగతా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎత్తుకున్న పాత పాటనే మళ్లీ పాడుతున్నారు. 11 ఏండ్ల నుంచి మోడీ కేటాయిస్తున్న నిధుల గురించే చెబుతున్నారు తప్ప.. పెద్దగా చేసిందేమీ లేదు. అంతేగాక వారి వారి అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్ల అభివృద్ధిపై మాత్రమే స్పందించి, మిగతా అంశాలను అటకెక్కిస్తున్న పరిస్థితులున్నాయి. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేవలం ప్రెస్ మీట్లకు, ప్రెస్ నోట్లకే పరిమితమయ్యారు. మిగతా ఎంపీలు పూర్తిగా ఎవరి దారి వారిదే అన్నట్టుగా మౌనం వహిస్తున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రాష్ట్ర నాయకత్వం ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

గత ఏడాదిన్నరగా అధ్యక్షుడు ఎన్నికపై నాన్చుడు

ఇక ఎంపీ, ఎమ్మెల్యేల పరిస్థితులు అటుంచితే, సంస్థాగత ఎన్నికలు మరుగున పడ్డాయి, అదిగో పులి, ఇదిగో తోక అన్నట్టు గత ఏడాదిన్నర నుంచి అధ్యక్షుడు ఎంపికపై ఊరిస్తూ వస్తున్నారు. సంస్థాగతంగా ఎన్నికలు పూర్తి చేయలేని బీజేపీ రాష్ట్ర స్థానిక ఎన్నికలను ఎదురుకుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. కేవలం మత పాచికల మాటున మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న బిజెపి పరివార్ సభ్యుల ప్రణాళికలు స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా పని చేస్తుందో చూడాలంటున్నారు. అంతేకాదు తమ పార్టీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుంచి చేరికలు ఉంటాయి, ఇప్పటికే చాలా మంది నేతలతో సంప్రదింపులు జరుగుతున్నాయని అంటున్నారు. అయితే ప్రజలకు కావల్సింది నిజాలు కాదు- ఇలాంటి బిల్డప్పులే. అవే ప్రస్తుతం ఓట్లు తెచ్చిపెట్టే ఉపాయాలు, అవే పదవులను మోసుకొస్తాయి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో కమలం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికసిస్తుందా? వికటిస్తుందా? తేలాల్సి ఉంది.

# కవిత పెట్టిన చిచ్చు.. బీఆర్ఎస్ నేతల్లో అయోమయం




హైదరాబాద్, గులాబీ పార్టీలో ఏం జరుగుతోంది..? ఒకప్పుడు జిల్లా పర్యటనకు కవిత వస్తున్నారంటేనే ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు ఎందుకు ముఖం చాటేస్తున్నారు..? కవిత పర్యటనల్లో పాల్గొంటే అధిష్టానం సీరియస్ అవుతుందన్న భయమా లేదంటే మరేదైనా కారణం ఉందా..? ఓవైపు కారు పార్టీ ఎమ్మెల్సీగా కవిత కొనసాగుతున్నా.. గులాబీ నేతలు అంటీముట నట్లుగా వ్యవహరించడం వెనుక మతలబేమైనా ఉందా..? అసలేంటి మ్యాటర్..?

కవిత విషయంలో బీఆర్ఎస్ విషయంలో నేతల్లో డైలమా

ఒక్క లేఖ.. ఒకే ఒక్క లేఖతో బీఆర్ఎస్‌లో పరిస్థితి అంతా మారిపోయిందట. అప్పటి నుంచి మొదలైన కాక రోజురోజుకూ పెరిగి పెద్దదవుతూ అనేక పరిణామాలకు దారి తీస్తోందట. అసలు లేఖ ఏంటి.. బీఆర్ఎస్‌లో అది పుట్టిస్తున్న కాక ఏంటన్నది చూసేముందు ప్రస్తుతం గులాబీ పార్టీలో నెలకొన్న పరిస్థితిని ఓసారి గమనిస్తే.. ఎమ్మెల్సీ కవిత విషయంలో బీఆర్ఎస్ నేతల్లో హైడ్రామా నెలకొందట. ఇంకా చెప్పాలంటే అధినేత కేసీఆర్ గారాలపట్టి అయిన కవిత పర్యటనల్లో పాల్గొంటే.. పరిస్థితి ఎటుపోయి ఎటు వస్తుందోనన్న భయం నెలకొందట.

గతంలో కవిత వస్తున్నారంటేనే నేతల్లో ఎంతో హడావిడి

నిజానికి బీఆర్ఎస్‌లో వివిధ పదవులు నిర్వహించారు కవిత. ప్రస్తుతం పార్టీ తరఫున ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. అయితే.. గతంలో ఎప్పుడైనా కవిత జిల్లా పర్యటనకు వస్తున్నారంటే చాలు గులాబీ పార్టీ నేతలు చేసే హడావిడి అంతా ఇంతా ఉండేది కాదనే చెప్పాలి. దగ్గరుండి స్వాగతం చెప్పడం మొదలు ఆమె నోటి నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయని ఎదురు చూసేవారట గులాబీ నేతలు.

ఎదురెల్లి మరీ స్వాగతాలు పలికేవారు

ఎంతో మంది కారు పార్టీ నేతలు కవిత చుట్టూ చక్కర్లు కొడుతుండే వారు. ఆమె దృష్టిలో పడేందుకు ప్రయత్నించేవాళ్లు. ఇంకా చెప్పాలంటే కవిత ఒక్క మాట చెప్పారంటే చాలు అధినేత కేసీఆర్ వద్ద అభయం లభించినట్లేనన్న టాక్ సైతం గతంలో విన్పించింది. ఆ క్రమంలోనే పలువురు పెద్ద నేతలు పదవులు పొందారు. ఇక చోటా మోటా పదవులైతే లెక్కేలేదు.

గతంలో పరిస్థితికి.. ఇప్పటికీ ఎంతో తేడా

కానీ, ఇప్పుడు మాత్రం సీన్ మారిందనే టాక్ పార్టీలోనే విన్పిస్తోందట. ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు మినహాయిస్తే పేరున్న నేతలు ఎవరూ పెద్దగా పాల్గొనడం లేదన్న టాక్ కేడర్ నుంచే విన్పిస్తోంది. అంతేకాదు.. ఇదంతా గమనించిన కవిత పార్టీ నాయకులతోనే ఈ విషయం అన్నారట.

కవిత లేఖ వ్యవహారంతో మారిన సీన్

అయితే.. ఇక్కడే కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో కవితతో కలిసి నడిచేందుకు పోటీ పడిన నేతలు ఎందుకు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు..? ఆమె పాల్గొన్న కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసేందుకు పోటీ పడిన వారు ఇప్పుడు ఎందుకు పక్కకు తప్పుకుంటున్నారు అంటే.. విన్పించే మాట.. ఒక్క లేఖ.

తాను రాసిన లేఖ ఎలా లీకేందన్న కవిత

ఢిల్లీ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం.. అనంతర పరిణామాలపై పార్టీ అధినేత కేసీఆర్‌కు కొన్ని రోజుల క్రితం ఓ లేఖ రాశారు కవిత. అయితే.. ఆ లేఖ లీక్ కావడం బీఆర్ఎస్‌లో ప్రకంపనలు పుట్టించింది. పార్టీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, తనకు ఎదురైన అనుభవాలు.. ఇలా పలు అంశాలపై తన అభిప్రాయన్ని%శౌ% తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌కు లెటర్ రూపంలో రాశారు ఎమ్మెల్సీ కవిత. అలాంటి లెటర్ ఎలా లీక్ అయిందన్నది ఆమె ప్రధాన ప్రశ్న. దీనిపైనే అమెరికా నుంచి వచ్చిన తర్వాత ప్రశ్నాస్త్రాలు సంధించారు కవిత. తనలాంటి వ్యక్తి రాసిన లెటరే లీకైతే.. ఇక మిగిలిన నేతలు, కార్యకర్తల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారామె.

కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ కవిత కామెంట్స్

ఇక్కడితే ఆగలేదు ఎమ్మెల్సీ కవిత. గులాబీ బాస్ కేసీఆర్ దేవుడే కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ ఆరోపించారామె. వాళ్ల వల్లే పార్టీకి నష్టం జరుగుతోందని మండిపడ్డారు. కవిత చేసిన ఈ కామెంట్లు బీఆర్ఎస్‌లోనే కాదు.. తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టించాయి.

కవిత వ్యాఖ్యలపై రియాక్టైన కేటీఆర్

కవిత లేఖ కాక పుట్టించడంతో పార్టీ తరఫున స్పందించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కవిత సోదరుడు కేటీఆర్. పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విషయాలను ఇంటర్నల్‌గా మాట్లాడితేనే మంచిదని అభిప్రాయపడ్డారు. ఏ స్థాయిలో ఉన్న నేతలైనా బహిరంగంగా మాట్లాడడం కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు కేటీఆర్.

కవిత పార్టీ అగ్రనేలకు మధ్య పెరిగిన దూరం

కవిత కామెంట్లకు, కేటీఆర్ కౌంటర్ సంగతి ఎలా ఉన్నా.. ఒక విషయంపై మాత్రం విస్తృతంగా చర్చ జరిగింది. అదే.. ఎమ్మెల్సీ కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ దేవుడు అయితే.. మరి దెయ్యాలు ఎవరు అన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ప్రత్యర్థి పార్టీల నేతలు విమర్శల బాణాలు ఎక్కు పెట్టడంతో బీఆర్ఎస్ ఇంటర్నల్ పాలిటిక్స్ కాస్తా రాష్ట్ర పాలిటిక్స్‌గా మారిన పరిస్థితి నెలకొంది.

ఎందుకొచ్చిన తంటా అంటూ మొఖం చాటేస్తున్న నాయకులు

ఇక, అప్పటి వరకు ఇంటర్నల్‌గా సాగిన విభేదాలు కవిత లేఖ లీక్ వ్యవహారం నుంచి రచ్చకెక్కాయి. దీనికి కేటీఆర్ కామెంట్లు జతకావడంతో పార్టీకి చెందిన సీనియర్లు, బడా నాయకులు ఎందుకొచ్చిన తంటా అని మౌనం వహించారట. దీనికి తోడు పార్టీ తరఫున ఎమ్మెల్సీగా ఉన్నా కవిత మాత్రం జాగృతి తరఫున తన కార్యక్రమాలు చేపడుతూ పోతున్నారు. జాగృతిలోకి వచ్చిన వారికి కండువాలు కప్పడంతోపాటు తాను స్వయంగా బీసీ రిజర్వేషన్లు, బనకచర్ల వివాదం సహా మరికొన్ని అంశాలు ప్రస్తావిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఇప్పటికైనా పరిస్థితిలో మార్పు వస్తుందా?

ఓవైపు కేటీఆర్, హరీశ్‌రావు సహా ఇతర నేతలు అన్నట్లుగా ఉంటే.. మరోవైపు ఎమ్మెల్సీ కవిత ఒక్కరే కన్పిస్తున్నారు.

దీంతో్.ఎటు వైపు ఉండాలో తేల్చుకోలేక పోతున్నారట గులాబీ సీనియర్ నేతలు. ఇప్పటికైనా పరిస్థితిలో మార్పు వస్తుందా లేదంటే తమకు ఇబ్బందులు తప్పవా లోలోన గుబులు చెందుతున్నా రట.

## ఓయూ పరిధి పరీక్షలా ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు.

# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్,హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ

హైదరాబాద్,తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్టే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను అటకెక్కించి, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలును గాలికి వదిలేశారు అంటూ ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటి పరుగులు తీసినా, చేతల పరంగా మాత్రం ప్రజలు ఇంకా నిరీక్షణలోనే ఉన్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని, పాలన అంటే ప్రతిపక్షాలపై కక్ష సాధించడమేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. యాదవ, కురుమ వర్గాలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఆయన ప్రస్తావించారు. వంద రోజులలో గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పిన వాడివి, కానీ ఇప్పటి దాకా డిడి డిపాజిట్ చేసిన వారి సొమ్ము కూడా తిరిగి ఇవ్వలేని దుస్థితి మీది. మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ ముందు గొర్రెలతో నిరసన అని వ్యాఖ్యానించారు. మీ మోసాన్ని ప్రజలు గుర్తుంచుకుంటారు.. ఇంకా జాగ్రత్త పడకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

# ఇప్పట్లో లేనట్టే..

హైదరాబాద్,తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పక్షాలు ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. ప్రధానంగా మూడు కారణాలు అడ్డు పడుతున్నాయని తెలుస్తోంది. తాజాగా సోమవారం ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగినప్పుడు ప్రభుత్వం కీలక విషయాన్ని వెల్లడించింది. ఎన్నికలు ఇప్పట్లో జరిపే ఉద్దేశం ఉన్నా.. ఇప్పట్లో జరపలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం కుల గణన ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని.. పూర్తిస్థాయి లో నివేదిక రావాల్సి ఉందని తెలిపింది.అయితే.. కోర్టు ప్రభుత్వాన్ని సీరియస్‌గా ప్రశ్నించింది. “ఇంకా ఎన్నాళ్లు ఈ ప్రక్రియను సాగదీస్తారు?” అని నిలదీసింది. దీంతో మరో నెల రోజులు అయినా తమకు సమయం పడుతుందని.. అప్పటి వరకు సమయం ఇవ్వాలని కోరింది. మరోవైపు.. ఎన్నికల కమిషన్ అధికారులు కూడా తమకు ఏర్పాట్లు చేసేందుకు, నిర్వహించేందుకు కనీసంలో కనీసం 60 రోజులు(రెండు మాసాలు) పడుతుందని.. అప్పటి వరకు సమయం ఇవ్వాలని కోరింది. దీనిపై హైకోర్టు స్పందించలేదు. వాస్తవానికి గత ఏడాది ఫిబ్రవరి 1నే గ్రామ స్థాయి స్థానిక సంస్థలకు కాలం ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో పంచాయితీలకు చెందిన సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు కోర్టును ఆశ్రయించారు. ఎన్నికలు నిర్వహించేం దుకు ప్రభుత్వం తాత్సారం చేస్తోందని.. ఈ నేపథ్యంలో తమను పొడిగించాలని.. కోర్టును కోరారు. లేకపోతే, వెంటనే ఎన్నికలు పెట్టేలా అయినా.. సర్కారును ఆదేశించాలని వారు కోరారు. ఈ పిటిషన్లను కలిపి విచారిస్తున్న కోర్టులోనూ వాయిదాలపై వాయిదాలు పడుతున్నాయి. దీంతో పంచాయతీలు, గ్రామాల్లో ఎటుచూసినా ఈ చర్చే కనిపిస్తోంది. వినిపిస్తోంది. ఇక, ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంపై ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పట్లో ఎన్నికలకు అవకాశం కనిపించడంలేదని తెలుస్తోంది.

కారణం ఏంటి?

అయితే.. అసలు ఎన్నికల విషయంపై కాంగ్రెస్ సర్కారు వెనుకంజ వేయడానికి పైకి చెబుతున్న కుల గణన మాత్రమే కారణం కాదని తెలుస్తోంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా నిధులు ఇప్పుడిప్పుడే పడుతున్నాయి. రైతుల నాడిని ప్రభుత్వం పసిగట్టాల్సిన అవసరంఉంది దీనికితోడు ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం కూడా.. చర్చకు వస్తోంది. ఈ రెండు కీలక అంశాలు.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపిస్తాయి. మరోవైపు.. సర్కారుపై పూర్తిస్థాయిలో సంతృప్తి వచ్చిందా? లేదా? అనేది కూడా ప్రభుత్వానికి సందేహంగా మారింది. ఈ క్రమంలోనే ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు మీనాక్షి నటరాజన్ పిలుపునిచ్చారు. వెరసి.. ఎన్నికల వాయిదాకు పలు కారణాలు కనిపిస్తున్నాయి.

# పవన్ ఆరాటమే కానీ !



అమరావతి,మాట్లాడితే చాలు ఏపీలో కూటమి ప్రభుత్వం పదిహేనేళ్ల పాటు అధికారంలో ఉంటుందని జనసేన అధినేత హెూదాలో పవన్ కళ్యాణ్ చెబుతూ ఉంటారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మరోసారి ఆ మాటే వల్లించారు. అయితే ఈసారి పదిహేనుని కాస్తా ఇరవై ఏళ్లకు పెంచేశారు. అంటే 2045 వరకూ అన్న మాట.ఇది ఫక్తు రాజకీయం. ఇక్కడ రాజు ఎవరో మంత్రి ఎవరో క్షణ క్షణం మారుతూ ఉంటుంది. రాజకీయాల్లో ఎపుడూ అడ్వాంటేజెస్ అవకాశాలు ఇవే ప్రముఖ పాత్ర పోషిస్తాయి. చాన్స్ తీసుకోవాలని పై చేయి సాధించాలని ప్రతీ ఒక్కరూ ఎత్తులకు పై ఎత్తు వేస్తూంటారు.అటువంటి రాజకీయాల్లో ఎన్నికల ముందు పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చాక విడిపోయిన పార్టీలు ఎన్నో కనిపిస్తాయి. అంతదాకా ఎందుకు బీహార్ లో నితీష్ కుమార్ 2020 నుంచి ఈ రోజుదాకా ఎన్డీయే నుంచి ఇండియా కూటమికి అలాగే ఇండియా కూటమి నుంచి ఎన్డీయేకు ఇలా ఎన్నిసార్లు పిల్లి మొగ్గలు వేశారో అంతా చూశారు.దేశ రాజకీయాల్లో ఇలాంటివి మామూలుగానే జరుగుతుంటాయి. అంతిమ లక్ష్యం అధికారం అయినపుడు రాజకీయం అనే తులాభారంలో త్రాస్ కూడా అటే మొగ్గుతుంది. అందువల్ల ఈ రోజు ఎలా గడచింది అన్నదే అంతా చూసుకుంటారు. ఇక ఏపీలో మూడు పార్టీల కూటమి పాలనకు ఏడాది కాలం గడచింది. వివాదాలకు చోటు లేకుండా ఈ ఏడాది గడిపినందుకు కూటమి పార్టీలను అభినందించాలి.అయితే అది పై స్థాయిలోనే సుమా అన్న మాట కూడా ఉంది. కాస్తా దిగువకు వస్తే గ్రౌండ్ లెవెల్ లో కూటమి పార్టీల మధ్య సిగపట్లు కొనసాగుతూనే ఉన్నాయి అని ప్రచారంలో ఉంది. ఇక పెద్దన్నగా టీడీపీ ఉన్నా అన్ని పదవులూ తమకే దక్కలేదన్న అసంతృప్తి కూడా పసుపు పార్టీలో ఉంది. జనసేన కోటాలో ఒక సామాజిక వర్గాన్ని సంతృప్తి పరుస్తూ టీడీపీలో ఉన్న బలమైన సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు అన్న ఆవేదన తమ్ముళ్ళల్లో ఉంది.బీజేపీలో అయితే తమకు నామినేటెడ్ పదవులు పెద్దగా దక్కడం లేదు అన్న నిరాశ ఉంది. జనసేన విషయమే తీసుకుంటే వారికి పవన్ చెప్పిందే వేదం అని ఎంత అనుకున్నా తన నాయకుడు ఎప్పటికీ ఉప దళపతిగానే ఉండిపోతారు అంటే మాత్రం వారు మాత్రం ఎంతకాలం అలా కూటమిని మోస్తారు అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది.ఇంకో వైపు చూస్తే బీజేపీ ఏపీలో విస్తరించాలనుకుంటోందని ప్రచారం సాగుతోంది. చంద్రబాబు జమానా నడించేంతవరకూ ఆగి ఆ తరువాత తన వ్యూహాలను అమలు చేస్తుందని కూడా ప్రచారంలో ఉన్న విషయం. ఇక ఏపీలో ఒక బలమైన సామాజిక వర్గం పవన్ ని సీఎం గా చూడాలని అనుకుంటోంది. అలాగే అభిమానులు కూడా వచ్చే ఎన్నికల దాకానే కూటమిలో ఉప పాత్రకు జనసేనను అంగీకరిస్తారు అని అంటున్నారు.ఇవన్నీ పక్కన పెడితే రెండు దశాబ్దాల పాటు కూటమి పార్టీల బంధం కొనసాగాలని ఒక్క జనసేన తప్ప టీడీపీ నుంచి కానీ బీజేపీ నుంచి కానీ ఈ తరహా ప్రకటనలు అయితే రావడం లేదు. మరి పవన్ ఆరాటమే కానీ వాస్తవాలు వేరేగా ఉంటాయన్నది కూడా విశ్లేషణలు ఉన్నాయి. ఏది ఏమైనా ఒకే పార్టీని కానీ కూటమిని కానీ ఇన్ని దశాబ్దాలు అధికారంలో ఉంచిన చరిత్ర గత నలభై ఏళ్ళలో ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చిన దాఖలాలు కూడా లేవు.ఇక అభివృద్ధి కోసం ఒకే పార్టీ ఉండాలని అందరూ అంటారు. కానీ అభివృద్ధి నిరంతర ప్రవాహం లాంటిది. అందువల్ల రాజకీయాల్లో అంతిమ నిర్ణేతలు అసలు తీర్పరులు ప్రజలే. మొత్తానికి కూటమికి కట్టుబడిపోతాను అన్న పవన్ నిబద్ధతను నిజాయతీని ఎవరూ ప్రశ్నించలేరు కానీ రాజకీయంగా చూస్తే సాధ్యాసాధ్యాల మీదనే అంతా ఆలోచిస్తున్నారు.

# ఎయిరిండియా బ్లాక్ బాక్స్.. రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ,జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా దుర్ఘటన భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. మధాహ్నం 1:39 గంటల ప్రాంతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్ కు బయలుదేరిన విమాన.. టెకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 274 మంది మృతి చెందారు.దీంతో... ఈ విమాన ప్రమాదానికి గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రమాదం జరిగిన రోజు నుంచే ఈ ఘటనకు గల కారణాలను అన్వేషించే ప్రక్రియ మొదలైంది! ఈ సమయంలో ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు ఇప్పుడు అందరి దృష్టి 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది.ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం ఈ బ్లాక్ బాక్స్ ను ఘటనా స్థలం నుంచి స్వాధీనం చేసుకున్నప్పటి నుంచీ దీనిపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బ్లాక్ బాక్స్ దెబ్బతిందని, అందువల్ల దాన్ని విదేశాలకు పంపించేందుకు సిద్ధమైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయని ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలో విమానయానశాఖ మంత్రి స్పందిం చారు .అవును.ఎయిరిండియా ప్రమాదంలోని బ్లాక్ బాక్స్ దెబ్బతిందని, దాన్ని విదేశా లకు పంపించేందుకు సిద్ధమవుతున్నారని.. ఇందులో భాగంగా.. అమెరికాలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశాలు ఉన్నాయని విపరీతంగా ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఆ ప్రచారాలన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ



కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సమ్యుక్త ఆధ్వర్యంలో పూణెలో జరిగిన హెలీ కాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్ క్రాఫ్ట్స్ సమ్మిట్ – 2025 సందర్భంగా మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు. 'బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపిస్తున్నారా?' అనే విలేకరుల ప్రశ్నకు స్పందించారు.ఇందులో భాగంగా. అవన్నీ కేవలం ఊహాగానాలే అని.. బ్లాక్ బాక్స్ భారత్ లోనే ఉందని.. దీన్ని ప్రస్తుతం ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోం దని స్పష్టం చేశారు. ఇదే సమయంలో. 'ఎప్పట్లోగా డేటాను పొందొచ్చు?' అనే మరో ప్రశ్నకు స్పందిస్తూ.చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారమని, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండని అన్నారు. దీంతో.జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం లభ్యమైన బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపలేదని, భారత్‌లోనే విషయం స్పష్టమైంది.

# ప్రజల్లోనే లేరు.. అయినా ఎమ్మెల్యేకు జేజేలా ...!

అమరావతి,ఆయన సీనియర్ ఎమ్మెల్యే.. మాజీ మంత్రి కూడా. దీనిని ఎవరూ కాదనరు. పైగా.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీల ప్రభంజనాన్ని కూడా తట్టుకుని గెలిచారు. దీనికి కూడా ఎవరూ కాదనలేని పరిస్థితి. అయితే.. గత ఏడాది కాలంలో ఆయన ప్రజల మధ్య ఉన్నారా? అంటే.. లేరు అనే సమాధానమే వినిపిస్తుంది. పైగా.. అనేక కేసులు కూడా ఆయనపై నమోదయ్యాయి. దీంతో ఆయా కేసుల నుంచి బయట పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ంతో ప్రజలను పట్టించుకోవడమే లేదు. అయినా.. ఆయనకు ప్రజల మద్దతు ఉందని.. తమ ఎమ్మెల్యే బాగా పనిచేస్తున్నారని ఓ సర్వే రిపోర్టు చెప్పుకొచ్చింది. మరి దీనిని ఎలా నమ్మాలి? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇంతకీ ఆ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. పుంగనూరు నుంచి గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. ఒక్కసారి కూడా.. ఆయన ప్రజల మధ్యకు రాలేదు. వారి సమస్యలు వినలేదు. ఎందుకంటే.. ఆయనే సమస్యల్లో కూరుకుపోయారు.మదనపల్లె ఫైళ్ల దగ్ధం నుంచి భూముల కుంభకోణాల వరకు కూడా పెద్దిరెడ్డిపై నే కాకుండా.. ఆయన సతీమణిపైనా కేసులు నమోదయ్యాయి. ఇలాంటి సమయంలో ఆయన అసలు బయటకు రావడం లేదు. కానీ.. తాజా సర్వేలో ఆయన గ్రీన్ జోన్‌లో ఉన్నారని.. ప్రజలు ఆయన పట్ల సానుకూలంగా ఉన్నారని చెప్పుకొని రావడం గమనార్హం. అయితే.. ఈ సర్వేపై టీడీపీ నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మధ్య లేని నాయకుడికి ప్రజలు సానుకూలత ఎలా



చూపిస్తారన్న ప్రశ్న.ఇక, అంతో ఇంతో ప్రజల్లో ఉంటున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని సర్వే సంస్థలు.. రెడ్ రోజ్‌లో ఉంచాయి. దీనిపైనా అనేక సందేహాలు ఉన్నాయి. ఆమె ప్రజల సమస్యలు వినేందుకు ప్రతి సోమవారం నియోజకవర్గంలో దర్బార్ పేరుతో కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యలను ప్రస్తావిస్తున్నారు. పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయినా.. ఆమె రెడ్ జోన్‌లో ఉన్నారన్నది సర్వేలు చెబుతున్న మాట. దీంతో సర్వే సంస్థలు చెప్పిన రిజల్ట్‌పై సందేహాలు నెలకొన్నాయి. మరి ఏ ప్రాతిపదికన సర్వేలు చేశారో.. వారికే తెలియాలి.

# పురందేశ్వరి వెనుకబడ్డారా..



అమరావతి,ఏపీ బీజేపీ చీఫ్‌గానే కాకుండా.. రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా కూడా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలను మెప్పించడంలో వెనుకబడ్డారా? పార్లమెంటు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించలేక పోతున్నారా? ప్రజలకు ఆమెకు మధ్య సత్సంబంధాలు తగ్గిపోతున్నాయా? అంటే.. ఔననే అంటున్నాయి .. సర్వే సంస్థలు. తాజాగా ఏడాది పాలన ముగిసిన తర్వాత.. రాష్ట్రంలో ఎంపీల పనితీరుపై సర్వేలు జరిగాయి. వీటిలో 10వ స్థానంలో పురందేశ్వరి నిలవడం గమనార్హం.రాష్ట్రంలో 25 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వీరిలో ప్రజలకు చేరువైన వారు.. ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నవారు? నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్న వారు..? ఇలా.. అనేక కోణాల్లో సర్వే సంస్థలు ప్రజల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలో ఒక సంస్థ చేసిన సర్వేలో తొలి నుంచి 10వ స్థానంలో పురందేశ్వరి చోటు దక్కించుకున్నారు. మరో సంస్థ చేసిన సర్వేలో ఆమె 12వ స్థానంలో ఉన్నారు. సరే.. మొదటితే పరిగణనలోకి తీసుకున్నా.. ఆమె పనితీరు పుంజుకోవాల్సిన అవసరం ఉంది.

ఏంటి కారణాలు?

పురందేశ్వరి వెనుకబడి ఉండడానికి కారణాలు చాలానే ఉన్నాయని సర్వే సంస్థలు తెలిపాయి. ప్రజలకు ఆమె దూరంగా ఉంటున్నారన్నది ప్రధాన సమస్య. తాను చేయాల్సిన పనులను కూడా వదిలేసి.. అంతా రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందన్న ధోరణిలో ఆమె వ్యవహరిస్తున్నారన్నది మరో సమస్య. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఉంటానని.. సమస్యలు పరిష్కరిస్తానని పురందేశ్వరి గతంలోనే ప్రకటించారు. కానీ, అలా అయితే.. పరిస్థితి ఇలా ఉండదుకదా! ప్రజలు ఎక్కువగా ఆమెను చూసి చాలా కాలమైందని చెబుతున్నారు.నిజానికి రాష్ట్ర బీజేపీ పార్టీ చీఫ్‌గా ఉన్న నేపథ్యంలో పురందేశ్వరి బిజీగా ఉన్నారు. కానీ, ఆమె తన వారిని ఇక్కడ పెట్టుకుని ప్రజలకు.. ఆమెకు మధ్య సంబంధాలు తొలిగిపోకుండా చూసుకోవాలి. కానీ, ఈ ప్రయ త్నం చేయడం లేదు. పైగా ఎవరినీ ఆమె విశ్వసించడం లేదన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. దీనికి తోడు రాజమండ్రిలో సమస్యలే లేవన్నట్టుగా ఆమె వ్యవహరిస్తున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. సో.. ఈ కారణంగానే పురందేశ్వరి బాగా వెనుకబడ్డారన్నది సర్వేలు చెబుతున్న మాట. మరి ఆమె తన పద్ధతిని మార్చుకుంటారో లేదో చూడాలి.

# విజయం మాదేనంటూ ఇరాన్, ఇజ్రాయెల్ ప్రకటనలు.. ఏం సాధించారు?




టెహ్రాన్:మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో 12 రోజుల పాటు నడిచిన యుద్ధం ప్రస్తుతానికి కాల్పుల విరమణతో ఆగిపోయింది. ప్రస్తుతానికి ప్రపంచదేశాలన్నీ ఊపిరిపీల్చుకున్నాయి. ఇరాన్ అణు స్థావరాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో దాడులు చేయడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ఇరాన్ కూడా తగిన విధంగా డ్రోన్లతో ఇజ్రాయెల్ నగరాలపై విరుచుకుపడింది. ఇరు వైపులా వందల సంఖ్యలో ప్రజలు చనిపోయారు. ఇది చాలాదన్నట్లు అమెరికా కూడా "ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్" పేరుతో భారీ బంకర్ బస్టర్ బాంబులతో ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసింది. అమెరికా దాడిని ప్రపంచదేశాలన్నీ తప్పు బట్టాయి. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తి విరుద్ధమని విమర్శించాయి. రష్యా అయితే తమ అణుబాంబులు ఇరాన్ కు అందిస్తామని పరోక్షంగా వ్యాఖ్యలు చేసింది. కానీ ఇరాన్ ఖతార్ లోని అమెరికా ఎయిర్ బేస్ పై బాలిస్టిక్ మిసైల్స్ తో దాడులు చేయడంతో సీన్ మొత్తం మారిపోయింది. దీంతో ఈ యుద్ధం ఇక గల్ఫ్ దేశాలన్నింటికీ వ్యాపిస్తుందని భయపడుతున్న వేళ. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ యుద్ధం ఆపేస్తున్నాం అని చెప్పి.. కాల్పుల విరమణ ప్రకటించారు.

అయితే ఇదంతా జరిగాక.. ఇప్పుడు ఈ మూడు దేశాలు గెలుపు మాదే నంటే కాదు మేము విజయం సాధించామని ప్రకటనలు చేస్తున్నాయి. నిజానికి ఈ యుద్ధంలో ఏ దేశం ఏం సాధించింది? అనే ప్రశ్న తలెత్తుతుంది.

మూడు దేశాల విజయ ప్రకటనలు

యుద్ధంలో ఈ విరామంతో.. అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మూడు దేశాలు ఇది తాము సాధించిన విజయంగా చెప్పుకుంటున్నాయి. ఇరాన్ యొక్క అణు సామర్థ్యాన్ని బలహీనపరిచినట్లు అమెరికా చెప్పుకుంటోంది. ఇరాన్‌ను గణనీయంగా బలహీనపరిచినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు ఇరాన్ నాయకులు కూడా ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశమైన అమెరికాని ఎదిరించి నిలబడ్డామని చెప్పుకుంటోంది. ఈ మూడు దేశాలు తమ ప్రజలను ఒప్పించడానికి ఇదే ప్రచారాన్ని ఉపయోగిస్తున్నాయి.

అమెరికా ఏం సాధించింది?

అమెరికా ఎప్పుడూ ఇరాన్, ఇజ్రాయెల్ సంఘర్షణకు దౌత్యపరమైన పరిష్కారాన్ని సమర్థించింది. కానీ ఆదివారం.. దాని B-2 బాంబర్లు ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై దాడి చేశాయి. ట్రంప్ ఇరాన్‌ను "మధ్యప్రాచ్యంలో బెదిరింపు శక్తి" అని పిలిచి, శాంతిని కోరకపోతే మరింత దాడులు ఉంటాయని హెచ్చరించారు. అయితే, ఇరాన్ ఖతార్‌లోని అమెరికా మిలిటరీ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన తర్వాత, ట్రంప్ దాడి చేయకూడదని నిర్ణయించారు. ఎందుకంటే ఇరాన్ ముందుగా హెచ్చరిక ఇచ్చింది. ఈ దాడిలో అమెరికన్లు గాయపడలేదు, కనుక ట్రంప్ శాంతి స్థాపకుడిగా కనిపించారు.

ఇజ్రాయెల్ సాధించిన విజయం

అమెరికా దాడులకు ముందు, ఇజ్రాయెల్.. ఇరాన్ యొక్క అణు, సైనిక లక్ష్యాలపై దాడులు చేసి, ఇరాన్ యొక్క వైమానిక రక్షణ వ్యవస్థలను నాశనం చేసింది. అంతేకాకుండా ఇరాన్ కు చెందిన ముఖ్య సైనిక నాయకులను ఇజ్రాయెల్ హతమార్చింది. అమెరికా దాడులు ఇజ్రాయెల్‌కు పెద్ద లాభాన్ని చేకూర్చాయి. ఎందుకంటే అమెరికా తమ వైపే ఉందని ఇజ్రాయెల్ మరోసారి ప్రపంచానికి చూపించింది.

పెరిగిన ఇరాన్ ధైర్యం

అమెరికా దాడుల తరువాత, ఇరాన్ కష్టాలు మరింత పెరిగాయి. అయినా ఇరాన్ ఒంటరి పోరాటం సాగించింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా ఖమేనీ ఒక బంకర్‌లో ఉంటూ.. పరిమిత దాడిని ఆదేశించారు. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్ బేస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. అయితే ఈ దాడులకు ముందే ఇరాన్.. అమెరికా, ఖతార్ దేశాలను హెచ్చరించింది. ఈ దాడిలో ఎవరూ చనిపోలేదు, కనుక అమెరికా తిరిగి దాడి చేయకుండా ఆగిపోయింది. ఇరాన్ తన బలాన్ని చూపించడంతో శాంతియుతంగా విరామానికి దారితీసింది. ఇజ్రాయెల్ తో తాము సంధి చేసుకుంటున్నట్లు ఇరాన్ ప్రకటించింది.

ఈ శాంతి శాశ్వతం కాదు

ఈ విరామం ప్రపంచ శక్తులకు ఊరటనిచ్చినప్పటికీ, ఇది శాంతి తాత్కాలికం. ఇరాన్ అణు సామర్థ్యం గురించి ఇంకా సందేహాలు ఉన్నాయి. ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీశామని అమెరికా ప్రకటించినా.. ఇరాన్ మాత్రం ఈ వాదనలను తిరస్కరించింది. ఈ యుద్ధం తరువాత ఇరాన్ తన అణు సామర్థ్యాన్ని మరింతగా పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. అందుకే ఈ సమస్యను మూడు దేశాలు.. సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రపంచ దేశాలు సూచిస్తున్నాయి.

# 'ఇక బీజేపీలో చేరికా?'.. కుండబద్దలు కొట్టేసిన శశిథరూర్

న్యూఢిల్లీ: పీయూష్ గోయల్‌తో సెల్ఫీ దిగడం, ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆకాశానికి ఎత్తడం, భారత ప్రధాని నరేంద్ర మోదీని పొగడడం, అదే తరుణంలో కాంగ్రెస్‌తో విభేదాలున్నాయని అంగీకరించడం.. ఇవన్నీ వేటికి సంకేతాలుగా భావించొచ్చు!. ఇదే విషయాన్ని తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వద్ద ప్రస్తావించగా.. ఆయన చిరునవ్వుతో అదేం లేదంటున్నారు. శశిథరూర్ రాసిన ఓ వ్యాసం పబ్లిష్ అయ్యింది. ఆపరేషన్ సిందూర్.. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విదేశాంగ ప్రచారం భారతదేశ ఐక్యతను, సంకల్పాన్ని సూచించిందని ఆ కథనంలో థరూర్ రాశారు. ఈ వ్యాసాన్ని ప్రధానమంత్రి కార్యాలయం కూడా షేర్ చేయగా.. బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందిస్తూ "శశిథరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని లోపాలను.. ఆ పార్టీలోని విభేదాలను బహిర్గతం చేశాయి" అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలన్నీ బీజేపీలో చేరికకు సంకేతాలుగా భావించొచ్చా? అని మంగళవారం ఎదురైన ప్రశ్నకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందించారు. ఇవేవీ నేను బీజేపీలో చేరతానన్న సంకేతం కాదని స్పష్టత ఇచ్చారాయన. "విదేశాంగ మిషన్ విజయాన్ని మాత్రమే నేను ఆ వ్యాసంలో ప్రస్తావించా. ఇది అన్ని పార్టీల ఐక్యతను ప్రతిబింబించే విషయం మాత్రమే" అని అన్నారాయన. "ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి. అయితే ఇది బీజేపీనో, కాంగ్రెస్ తీసుకొచ్చిన విదేశాంగ విధానం కాదు. ఇది భారతదేశ విదేశాంగ విధానం. సుమారు 11 ఏళ్ల కిందట పార్లమెంట్‌లో విదేశాంగ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. అంత మాత్రాన నేను ప్రధాని మోదీ పార్టీలో చేరతానని కాదు. ఇది జాతీయ సమైక్యతకు సంబంధించిన ప్రకటన మాత్రమే" అని కుండబద్ధలు కొట్టారాయన. అంతకుముందు.. కాంగ్రెస్ అధిష్టానంతో తనకు కొన్ని విషయాల్లో విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి నాలుగు గోడల మధ్య



చర్చించుకుంటే పరిష్కారం అయ్యే విషయాలేనని, వాటి గురించి సమయం వచ్చినప్పుడు చెబుతానని థరూర్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు." గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు నా విజయంలో కీలక పాత్ర పోషించారు. నేను ఇప్పటికీ కాంగ్రెస్‌కు విదేయుడినే. పార్టీకి అవసరమైతే పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇతర పార్టీలో చేరే ఆలోచన ఏమాత్రం లేదు" అని ఆ సమయంలో అన్నారయన. అలాగే, తాను ప్రజాస్వామ్యవాదిగా, మతతత్వానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయాన్ని నమ్మే వ్యక్తినంటూ గతంలోనూ ఆయన చాలాసార్లు చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. అయితే ఆ పార్టీ సీనియర్ సభ్యులు థరూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆకాశానికి ఎత్తుతున్నారు. అలాగే.. ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటన విషయంలో కాంగ్రెస్ లైన్‌కు భిన్నంగా థరూర్ వ్యవహరించడమూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే థరూర్ తాజా వ్యాఖ్యలతో ఆయన బీజేపీలో చేరతారన్న ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది.

# దేశంలోని ప్రధాన ఎయిర్ పోర్టుల్లో 'సర్వేలెన్స్'..



న్యూఢిల్లీ,మొన్న జరిగిన అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు ప్రమాదంతో అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా "డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్" కీలక చర్య చేపట్టింది.ఢిల్లీ, ముంబయ్ సహా దేశంలోని ప్రధాన విమానయానాశ్రయాలు, పరిసర ప్రాంతాలు, స్థితిగతులు పై "సర్వేలెన్స్" నిర్వహించింది. భవిష్యత్తులో కూడా ఈ సర్వేలెన్స్ ను కొనసాగిస్తామని చెప్పింది. ఈ సర్వేలెన్స్ విమానాల భద్రత కోసం ఉపయోగిస్తారు.పౌర విమానయాన వ్యవస్థలో ఉండే లోపాలు, లోటుపాట్లు గుర్తించి వాటిని సరిచేయడానికి ఈ సర్వేలెన్స్ నిర్వహిస్తారు. దేశంలోని పౌరవిమానయాన వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని.. విమాన ప్రయాణాలు మరింత సేఫ్టీగా ఉండేలా చూసేందుకు ఈ సర్వేలెన్స్ ను చేపట్టింది డీజీఎస్ ఏ. విమాన ప్రయాణాలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించేందుకు ఈ చర్యలు చేపట్టింది. విమానంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదా అనేది ఇందులో గుర్తిస్తారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com